క్లుప్తంగా

స్వేచ్ఛగా ఓటు వేయండి



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ

వెల్దుర్తి(కృష్ణగిరి): మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఆయన ఆదివారం మండల కేంద్రంతోపాటు రామళ్లకోట, సూదేపల్లె, నర్సాపురం గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని, గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్ఓ డి.రామునాయక్

ఆలూరు: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సోమవారం నుంచి ప్రారంభమవుతుందని, ఇందుకు అవసరైన ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రామునాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ఉంటుందని దరఖాస్తు చేసుకున్న వారు వినియోగించుకోవాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటుకు దాదాపు 1,071 మంది కర్నూల్, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సంబంధించిన వారు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ఏజెంట్లు, పీఓ, ఏపీఓ,పోలీసు బందోబస్తును జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజన ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. తహసీల్దార్, చంద్ర శేఖరయ్య, డీటీ రజనీకాంత్‌రెడ్డి, ఎన్నికల డీటీ గుండాలనాయక్, సీనియర్ అసిస్టెంట్ బసన్నగౌడు ఉన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



రామచంద్రాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న నాగరత్నమ్మ, పార్టీ నాయకులు

పత్తికొండ రూరల్: పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారందరికీ మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ కోరారు. ఆమె ఆదివారం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ నారాయణదాస్, పత్తికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక, ఉప సర్పంచు కళావతి, పార్టీ నాయకులు కంగాటి వసంతమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించి ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిని రెండోసారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి



మీటేతండాలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తుగ్గలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు, చంద్రబాబు గత పాలనలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలంతా గమనించి ఎన్నికల్లో ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు విన్నవించారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కోడలు రమ్యారెడ్డితో కలిసి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్, ఉప్పర్లపల్లి, బాటతండ సర్పంచ్‌లు ప్రభాకరరెడ్డి, బాలమ్మ, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు భీమానాయక్, సర్పంచ్ గౌరవ సలహాదారు రామనాయక్‌తో కలిసి ఆదివారం బాటతండ, మీటేతండ, సూర్యతండ, ఉప్పర్లపల్లిలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పార్టీ నాయకులు రామాంజి, బాలమ్మ, రామదాసు నాయక్, రత్నానాయక్, జగదీష్‌నాయక్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పత్తికొండ నియోజకవర్గ వలస కార్మికులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి/మోతీనగర్: దేశంలోనే ఎక్కడా లేని విధంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లను ఇంటివద్దకే అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పష్టం చేశారు. ఆమె ఆదివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటీ హాలులో పత్తికొండ ప్రాంతానికి చెందిన వలస కూలీలు, కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగనన్న గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్‌కు ధీటుగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్య అందిస్తున్నారని, 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను ఏర్పాటుచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించారని చెప్పారు. కరోనా కష్టకాలంలో అమోఘమైన వైద్య సేవలతో ఎంతో మంది ప్రాణాలను రక్షించారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. నాడు ఇళ్లలో దాక్కున్న చంద్రబాబు, టీడీపీ నాయకులు అధికారం కోసం ఇప్పుడు మోసపూరిత వాగ్ధానాలతో వస్తున్నారని వాటిని నమ్మి మరోసారి మోసపోవద్దని కోరారు. జగనన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిచిందని చెప్పారు. రాజన్న రాజ్యం రావాలన్నా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవై రామయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంసీహెచ్ఎస్ మాజీ అధ్యక్షుడు నల్లమాల్పు అంజిరెడ్డి, కంచర్ల శ్రీనివాసరావు, కె.నాగభూషణం, పి.రాజు, లక్ష్మణ్, జే.రాముడు, స్వామి, హనుమంతు, ఎల్లప్ప, వెంకట్రాం రెడ్డి, ఓబులేష్ ఎంపీపీ అనుంరాజు ఆదెమ్మ, వైస్ ఎంపీపీ నాగప్ప, హనుమంతు సౌజన్య, మణిదీప్‌రెడ్డి, జయరాముడు, లక్ష్మన్న, లాలన్న, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం



హాళగుంద ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పెద్దగోనెహాళ్‌లో మేనిఫెస్టో ఇచ్చి ఓటు అడుగుతున్న నాయకులు

హొలహర్వి: మండలంలోని అర్దగేరి, కామినహాల్, గూళ్యం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామరెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, జానర్దన్‌నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్తూ సీఎం జగనన్న చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆలూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బి.విరూపాక్షిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సీఎం జగనన్న సంక్షేమ పథకాలతో తాము లబ్ధి పొందామని, తప్పకుండా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

హాళగుంద: మండల కేంద్రంతో పాటు పెద్దగోనెహాళ్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు ఈశా, కాకి ఫక్కీరప్ప, దొడ్డబసప్ప, హనుమప్ప, పంపాపతి, సిందువాళ కృష్ణయ్య, వెంకటరెడ్డి, రాఘవరెడ్డి, మల్లయ్య, సిద్దయ్య, శేఖర్ ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా విరూపాక్షి, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని ప్రజలను కోరారు.

నేడు కటారుకొండలో ప్రచారం

కృష్ణగిరి: మండల పరిధిలోని కటారుకొండలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడు తెలిపారు. ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రచారంలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి వెంకట్‌నాయుడు తెలిపారు. ప్రచారానికి పార్టీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి హాజరవుతారని పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

వడ దెబ్బతో శరీర వ్యవస్థ దెబ్బతింటుంది



ఓఆర్ఎస్ ద్రావణంపై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్ఓ ప్రవీణ్‌కుమార్

కర్నూలు(హాస్పిటల్): వడదెబ్బ కారణంగా మనిషి శరీర ఉష్ణోగ్రత నియంత్రించే వ్యవస్థ దెబ్బతింటుందని డీఎంహెచ్ఓ డాక్టర్ వై. ప్రవీణ్ కుమార్ చెప్పారు. ఆదివారం ఆయన బస్టాండ్‌ను సందర్శించి ప్రయాణికులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోవుతుండడంతో బయటకు వెళ్లేటప్పుడు ఎండ దెబ్బ తగలకుండా గొడుగులు, టవల్, రుమాలు తప్పనిసరిగా వాడాలన్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని, గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెవిలోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల వద్ద, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

వడదెబ్బకు గురైన వారికి అత్యవసర వైద్యచికిత్స అందించాలని, లేకపోతే ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారిని మొదట చల్లని నీటితో కానీ, నీటిలో ముంచిన వస్త్రంతో కానీ శరీరం మొత్తం మర్దన చేయాలన్నారు. ఉప్పు కలిపిన నీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ తాగించాలని సూచించారు. ఇవన్నీ చేస్తూనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లి సరైన వైద్య చికిత్స అందేలా చూడాలన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



మాట్లాడుతున్న ఆర్డీఓ నీలపు రామలక్ష్మి

పత్తికొండ రూరల్: ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారిణి, ఆర్డీఓ నీలపు రామలక్ష్మి సూచించారు. ఆమె ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మాట్లాడుతూ.. సోమ, మంగళ, బుధవారాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పత్తికొండలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విషయంలో ఎలాంటి గందరగోళం అవసరం లేదన్నారు. ఫారం-12 ఇచ్చిన ఉద్యోగులందరికీ వాయిస్ కాల్, మెసేజ్ ద్వారా తెలియజేశామన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండతో పాటు తుగ్గలి, మద్దికెర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు వేర్వేరుగా పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం



గోవర్ధనగిరిలో ప్రచారం చేస్తున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): సీఎం జగనన్న సారథ్యంలోని సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకునేందుకు ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి, కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని మదార్‌పురం, గోవర్ధనగిరి గ్రామాలలో సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌ఛార్జ్ సమీర్‌కుమార్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు, నెరవేర్చలేని హామీలున్న మేనిఫెస్టోను నమ్మవద్దన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ప్రచారంలో మదార్‌పురం వెంకట్రామిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, రామాంజనేయులు, పరమేశ్, మద్దిలేటి, గోవర్ధనగిరి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి

వెల్దుర్తి(కృష్ణగిరి): సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని గోవర్ధనగిరి నాయకుడు, మాజీ వీఆర్ఓ రమణారెడ్డి, కుటుంబ సభ్యులు గోపిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు స్పష్టం చేశారు. గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రచారం సందర్భంగా ఆ పార్టీ కండువాలు కప్పుకున్నారు. తామెల్లప్పుడు దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి, ప్రదీప్‌రెడ్డి కుటుంబీకుల వెన్నంటి ఉంటూ వచ్చామన్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటు నందిస్తూ ఉన్నామన్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. స్థానిక నాయకులు ఉన్నారు.

గుమ్మనూరు జయరాం తండ్రి బెదిరింపులు..

- చిప్పగిరి కో–ఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్‌కు ఫోన్‌లో బెదిరింపులు
- విరూపాక్షి తరఫున ప్రచారం చేస్తున్నందునే అక్కసు



ఆలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్వర్‌ఖాన్

ఆలూరు: మాజీ మంత్రి మ్మనూరు జయరాం తండ్రి గుమ్మనూరు బసప్ప ఫోన్ చేసి కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని చిప్పగిరి మండలం వైఎస్సార్‌సీపీ కో–ఆప్షన్ మెంబర్ సర్వర్‌ఖాన్ తెలిపారు. స్థానిక ఎల్లార్తి రోడ్డు సమీపంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీలో కొనసాగినప్పుడు తాము ఆయన గెలుపు కోసం పనిచేశామన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ మారడంతో విరూపాక్షిని జగనన్న అభ్యర్థిగా నిలిబెట్టారని, ఆయన గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం చేస్తుండటంతో బసప్ప ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు. విరూపాక్షి గెలుపుకోసం ప్రచారం చేస్తుండటంతో దుర్భాషలాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో విరూపాక్షి సోదరుడు శ్రీరాములు, ముస్లిం నాయకులు సత్తార్‌ఖాన్, రంగస్వామి, కేసరి శ్రీనప్ప, కేసరి కోనేటి, పోతప్ప, వెంకటరాముడు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ఎం.అగ్రహారంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మద్దికెర: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ సువర్ణపాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, సర్పంచ్ విజయుడు పిలుపునిచ్చారు. వారు ఆదివారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని విన్నవించారు. ఐడీసీ డైరెక్టర్ వెంకటేశులు, పార్టీ మండల కన్వీనర్ వెంకటేశులు, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, ఉద్దండ, లింగరాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే కురుబలకు ప్రాధాన్యత

ఆలూరు: కురుబ కులస్తులకు అధిక రాజకీయ ప్రాధాన్యతనిచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని బళ్లారి జిల్లా మాజీ డిప్యూటీ మేయర్, కురుబ సంఘం జిల్లా నాయకురాలు కురుబ శశికళ, ఆమె భర్త కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హుళేబీడు,మరకట్టు,పెద్దహోతూరు, తంభళబీడు గ్రామాల్లో బీసీ కులస్తులతో ప్రత్యేకంగా సమావేశమై ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షిని గెలిపించాలని కోరారు. అట్టడుగు వర్గాలకు చెందిన విరూపాక్షిని గెలిపించుకుంటే మన కులాలకు గుర్తింపు లభిస్తుందని చెప్పారు. తుంభళబీడు గ్రామ ఉప సర్పంచ్ బోయ వెంటేష్ శశికళను సన్మానించారు. అలాగే..ఆలూరు సింగిల్‌విండో మాజీ అధ్యక్షురాలు సౌమ్యారెడ్డి ఆయా గ్రామాల్లో విరూపాక్షిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారం చేశారు.

భరతనాట్య ప్రదర్శన

మంత్రాలయం: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంలో బెంగళూరుకు చెందిన కళాకారుల భరతనాట్య పదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం ప్రవచన మండపంలో కళాకారులు బిందూ శంకర్, అదితి జగదీష్ భరత నాట్య ప్రదర్శన కనువిందు చేసింది. భక్తి పూర్వక సంకీర్తనలకు నాట్య భంగిమలు భక్తులను అలరించాయి.



కమ్మరచేడులో మాట్లాడుతున్న విరూపాక్షి

వైఎస్ జగన్‌తోనే అన్ని వర్గాలకు మేలు

- వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి



డి.కోటకొండలో ప్రజలకు అభివాదం చేస్తున్న విరూపాక్షి

ఆలూరు రూరల్: ఐదేళ్ల జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందని, ఆ మేలు కొనసాగాలంటే.. మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కమ్మరచేడు గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ పద్మజ, వైకుంఠం మల్లికార్జున, సౌమ్య రెడ్డి, శశికళ, ఎంపీపీ రంగమ్మ, జెడ్పీటీసీ ఏరూరు శేఖర్, మల్లికార్జున రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు ఓటు వేస్తే గుమ్మనూరు జయరాంకు ఓటు వేసినట్లేనన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గుమ్మనూరు జయరాంకు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గాన్ని దోచుకున్నాడే తప్ప..అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. తాను గెలిచిన తర్వాత కమ్మరచేడులో నెల కొన్న తాగునీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం చేపడతానని, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు శ్రీధర్ రెడ్డి, అనీల్ రెడ్డి,జే.వీరేష్, పిన్నయ్య, గంగన్న,వీరేష్, శ్రీనివాసులు ఉన్నారు.

ఆస్పరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకంతో మంత్రి పదవి ఇచ్చి ఆదరిస్తే మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం కన్నతల్లి లాంటి వైఎస్సార్‌సీపీకి వెన్నుపోటు పొడిచి నమ్మక ద్రోహిగా మిగిలిపోయాడని, తనను ఆదరించి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి అన్నారు. ఆదివారం మండలంలోని డి.కోటకొండ, కై రుప్పల గ్రామాల్లో సర్పంచులు బీటీ జయలక్ష్మి, తిమ్మక్కతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా విరుపాక్షికి బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుమ్మనూరు జయరాం ఐదేళ్ల మంత్రి పదవి వెలగబెట్టినా గ్రామాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, ఆయనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు అన్యాయం చేశాడన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఆలూరు అసెంబ్లీ ఎన్నికల అబ్జర్వర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, నాయకులు కట్టెల గోవర్ధన, పెద్దయ్య, సుంకుర రామాంజనేయులు, రాజగోపాల్‌రెడ్డి, బసవరాజు, దత్తాత్రేయరెడ్డి, కేశవరెడ్డి, ఉశేని, రంగన్న, సుంకన్న, రామ్మోహన్‌రెడ్డి, వీరేష్, తోయజాక్షప్ప, పురుషోత్తమరెడ్డి, వేణుగోపాల్, వీరభద్రి, దుమ్మా నరసింహులు, పాండు, దుమ్మాగోపాల్, ప్రకాష్, శివ, లక్ష్మన్న, మనోహర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చిన్నాయప్ప, రాజన్న గౌడ్, కౌలుట్లయ్య, మోహన్, నరసింహులు, రామలింగడు పాల్గొన్నారు.

చిప్పగిరి: టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని నంచర్ల గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించి, మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ నియోజకవర్గ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, కన్వీనర్ మారయ్య, సొసైటీ అద్యక్షుడు మల్లికార్జున, నాయకులు సురేష్ రెడ్డి,నరసింహులు భీమ, హనుమంతు, యల్లప్ప, చల్లారామంజి పాలొన్నారు.



ఎండలో విరూపాక్షి ప్రసంగం వింటున్న డి.కోటకొండ వాసులు



నంచర్లలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి

సంక్షేమ పాలనకు పట్టం కట్టాలి



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కృష్ణగిరి: కుల, మత, పార్టీలకతీతంగా పేదల ఆర్థిక ఉన్నతి కొరకు తపించి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు పేదల ఇంటికి చేర్చిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి ప్రజలను కోరారు. ఆదివారం వారు మండల పరిధిలోని రామకృష్ణాపురం, యాగంటిపల్లె, టి.కొత్తూరు గ్రామాలలో మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని తద్వారా జగనన్నను మరోసారి సీఎంగా, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను, ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో ఆయా గ్రామాల నాయకులు రంగనాయకులు, పోతిరెడ్డి, సురేంద్రకుమార్, రామచంద్రుడు, దస్తగిరి, రామాంజనేయులు, వడ్డెరాజు, శివరాముడు, జయరాంరెడ్డి, సుంకన్న, హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.